ఐరాస శాశ్వత ప్రతినిధిగా పర్వతనేని హరీశ్

**ఓయూ పూర్వ విద్యార్థికి కీలక పదవి**

› 7




# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు NAMASTE TELANGANA

*పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..*

గురువారం THURSDAY 15.8.2024

కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16

సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 51 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఆర్మీ కెప్టెన్ వీరమరణం

**జమ్ముకశ్మీర్‌లో ఎదురుకాల్పులు**

**ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాది హతం**

**4 నెలల్లో 20 మంది జవాన్ల మృతి** › 7

## రాష్ట్రం నుంచి రాజ్యసభకు సింఘ్వి › 10

రాజస్థాన్ నేత ఎంపికపై తెలంగాణ నేతల ఆగ్రహం

తెలంగాణలో ఒక్క నేత కూడా దొరకలేదా అంటూ నిలదీత










సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు నియోజకవర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి జిల్లా టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు నిర్వహించిన ధర్నాలో పాల్గొని కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

# నేడైనా నిజం ఒప్పుకోండి

## మోటార్లు బిగించిందెవరు?.. మాటలు చెప్తున్నది ఎవరు?

- అబద్ధాలు ఆపి సీతారామపై సీఎం వాస్తవాలు చెప్పాలి
- దానిని కట్టిందెవరో ప్రజలకు వివరించాలి: తాతా మధు
- నీళ్ల కోసం బీఆర్‌ఎస్ ఆందోళన.. ఇల్లందులో బైక్ ర్యాలీ
- నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలి :హరిప్రియ
- పినపాకకు ఇవ్వకుండా ప్రాజెక్టు నీళ్లెలా తరలిస్తారు?
- మణుగూరు ధర్నాలో బీఆర్‌ఎస్ నేత రేగా కాంతారావు

ఖమ్మం, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/టేకులపల్లి/మణుగూరు టౌన్/ఖమ్మం: సీతారామ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి గురువారం వైరాలో జరిగే సభలో ప్రజలకు వాస్తవాలను వివరించాలని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు ఉద్యమసారథి కేసీఆర్ మానసపుత్రిక అని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఆయనే స్వయంగా రూపకల్పన చేసి నిర్మించిన ఎత్తిపోతల పథకం సీతారామ అని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం › 2వ పేజీలో



# ముమ్మాటికీ గుడ్డి దర్బారే!

- **సుంకిశాల మునిగిన 5 రోజులకు సర్కార్ దృష్టికి**
- **అధికారిక ఉత్తర్వుల్లోనూ దొర్లిన పొరపాట్లు**
- **సాగర్ ఇన్‌ఫ్లో ఎక్కువ చూపిన కమిటీ నివేదిక**
- **పనుల వద్ద సివిల్ ఇంజినీర్లను నియమించని బోర్డు**
- **దిద్దుబాటు చర్యలకు దిగిన రేవంత్ ప్రభుత్వం**
- **తాజాగా నలుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు**
- **ప్రాజెక్టు డైరెక్టర్‌ను నాన్-ఫోకల్ పోస్టుకు బదిలీ**
- **ఏజెన్సీ మీద చర్యలపై సర్కారు దోబూచులాట**
- **2న జరిగితే 7న దృష్టికి వచ్చిందని అంగీకారం**

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ మునకపై రాష్ట్ర ప్రభుత్వం తీరు ఆది నుంచీ గుడ్డి దర్బార్‌ను తలపిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా బుధవారం జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులతో పాటు ప్రభుత్వానికి సమర్పించిన కమిటీ నివేదికలోనూ పొరపాట్లు దొర్లినట్టు స్పష్టమవుతున్నది. సంఘటన జరిగిన రోజు అటు ఉన్నతాధికారులకుగాని, ఇటు ప్రభుత్వానికిగాని ఎలాంటి సమాచారం లేదని ప్రభుత్వమే › 11వ పేజీలో

# రెవెన్యూ దరఖాస్తులు లక్షకుపైగా రిజెక్ట్?

- క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే పెండింగ్ దరఖాస్తుల తిరస్కరణ
- పై నుంచి వచ్చిన ఒత్తిడి మేరకే చేశామని చెప్తున్న అధికారులు
- రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల రూపంలో రైతులకు కోట్ల రూపాయల నష్టం
- సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- మళ్లీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచనలు
- దరఖాస్తులపై డిప్యూటీ సీఎం, రెవెన్యూమంత్రి విరుద్ధ ప్రకటనలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలంలో వివిధ భూసమస్యల పరిష్కారం కోసం 203 దరఖాస్తులు రాగా.. అందులో 108 పరిష్కరించినట్టు చూపిన అధికారులు 95 దరఖాస్తులను తిరస్కరించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండలంలో 193 దరఖాస్తులు రాగా, అందులో 92 పరిష్కరించినట్టు చూపి 101 అప్లికేషన్లను రిజెక్ట్ చేశారు. తిరస్కరణకు గురైన దరఖాస్తుల్లో డాటా కరెక్షన్, నిషేధిత జాబితా తొలగింపు, సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్ వంటివే ఉన్నాయి. ఇలా రెండు మండలాల్లోనే కాదు.. రాష్ట్రంలోని 90 శాతం మండలాల్లో ఇలాగే తిరస్కరణ జరిగింది. తాజా సమాచారం ప్రకారం జూలైలో రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా దరఖాస్తులను రిజెక్ట్ చేశారు. దీనివల్ల రైతులు రూ.కోట్లు నష్టపోవటమే కాకుండా, తిరిగి దరఖాస్తు చేసుకోవటానికి ఆర్థిక భారాన్ని మోయాల్సిన దుస్థితి ఏర్పడింది.**

## నాలుగు నెలలుగా ఎదురుచూపులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు కంటె మల్లయ్య. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం మామిడిపల్లిలో వ్యవసాయంతో పాటు గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలోని సర్వే నంబర్ 461లో ఎకరం భూమి ఉన్నది. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన భూమి అది. పాత పహాణీలోనూ ఇతడే మోకాపై ఉన్నట్టు రికార్డులో నమోదైంది. ధరణిలో ఆ భూమి సస్పెక్టెడ్‌గా నమోదైంది. ఆ సమస్యను పరిష్కరించుకోవటానికి మీసేవ కేంద్రానికి వెళ్లి టీఎం-33లో దరఖాస్తు పెట్టుకున్నాడు. రూ.1,500 చలాన్ కట్టాడు. రెవెన్యూ అధికారులు దరఖాస్తును పరిశీలించి అన్నీ సవ్యంగానే ఉన్నాయని చెప్పారు. మల్లయ్య దరఖాస్తు చేసుకుని 4 నెలలు గడిచింది. సర్వే నంబర్‌పై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసు అతికించినా ఎలాంటి అభ్యంతరం రాలేదు. అయినా మల్లయ్య సమస్య పరిష్కారం కాలేదు. అధికారులు భూమిని చూడకుండానే దరఖాస్తును రిజెక్ట్ చేశారు. › 11





